




# కరపత్రం

SINCE 2014

శుక్రవారం జూలై 04 2025 సంపుటి :0 సంచిక :259 - శివప్రసాద్, మేనేజింగ్ ఎడిటర్ పేజీలు :4


## ప్రధాని మోడీకి ఘనా అత్యున్నత పురస్కారం

# రాబోయే ఐదేళ్లలో భారత్- ఘనాల మధ్య రెట్టింపు వాణిజ్యం





» ఘనంగా స్వాగతించిన ఘనా అధ్యక్షుడు...పార్లమెంటులో ప్రసంగం

» భారతదేశంలో 2,500 కంటే ఎక్కువ రాజకీయ పార్టీలు ఉన్నట్లు ప్రకటన

» ఆశ్చర్య పోయిన పార్లమెంట్ సభ్యులు

**న్యూఢిల్లీ,జులై 3:**

భరాత ప్రధానికి ఘనమైన స్వాగతం, సత్కారం లభించాయి. ఘనా అత్యున్నత పురస్కారం కూడా ప్రదానం చేసింది. రాబోయే ఐదేళ్లలో భారత్- ఘనా దేశాలు వాణిజ్యాన్ని రెట్టింపు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాయని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఘనాకు భారతదేశం కేవలం భాగస్వామి మాత్రమే కాదని.. ఇరుదేశాలు కలిసి జోడీగా అభివృద్ధి పథంలో ముందుకు సాగుతున్నాయని తెలిపారు. భారత కంపెనీలు ఘనాలో దాదాపు 900 ప్రాజెక్టులలో రెండు బిలియన్ డాలర్లు పెట్టుబడిగా పెట్టాయని మోదీ చెప్పుకొచ్చారు. ఐదు రోజుల పర్యటనలో భాగంగా పశ్చిమ ఆఫ్రికాలోని ఘనా దేశంలో ప్రధాని నరేంద్ర మోదీ పర్యటిస్తున్నారు. ఈ సందర్భంగా ఘనాలో ప్రధాని మోదీకి ఆ దేశ ప్రతినిధులు, ప్రజల నుంచి సాదర స్వాగతం లభిస్తోంది. ప్రధాని మోదీ, ఘనా అధ్యక్షుడు జాన్ ద్రామానీ మహామాతో పలు భాగస్వామ్య అంశాలపై చర్చించారు. ఇండియా.. ఘనాతో యూపీఐ డిజిటల్ చెల్లింపుల విధానాన్ని పంచుకునేందుకు సిద్ధంగా ఉందని ఈ సందర్భంగా మోదీ చెప్పారు. ఉగ్రవాదం మానవాళికి శత్రువని.. ఇరు దేశాలు స్పష్టం చేశాయని, ఉగ్ర ముప్పును ఎదుర్కోవడంలో పరస్పర సహకారాన్ని మరింత బలోపేతం చేయాలని నిర్ణయించినట్లు మోదీ వెల్లడించారు. రక్షణ, భద్రతా రంగంలో ఇరుదేశాలు కలిసి ముందుకు సాగుతాయని మోదీ చెప్పారు. సాయుధ దళాల శిక్షణ, సముద్ర భద్రత, రక్షణ సామాగ్రి సరఫరా, సైబర్ భద్రత తదితర రంగాల్లో భారత్- ఘనా దేశాల మధ్య పరస్పర సహకారం పెరుగనున్నదని ప్రధాని మోదీ తెలిపారు.

మిగతాద్ది 2 లో

## పెట్టుబడుల ఆకర్షణలో

# ముందున్న తెలంగాణ



» అభివృద్ధికి కేంద్రంగా హైదరాబాద్ నగరం
» దేశానికి ఫ్యూచర్ సిటీని అందించబోతున్నాం
» ప్రపంచ నగరాలతోనే తమ పోటీ ఉంటుంది
» డిసెంబర్ 9న విజన్ డాక్యుమెంట్ ఆవిష్కరణ
» మలబార్ గోల్డ తయారీ యూనిట్ ప్రారంభంలో సిఎం రేవంత్

**రంగారెడ్డి,జులై 3 :**

హైదరాబాద్‌ను ప్రపంచ పెట్టుబడుల కేంద్రంగా తీర్చిదిద్దేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. గురువారం మహేశ్వరంలో మలబార్ జెమ్స్ అండ్ జ్యువెలరీ తయారీ యూనిట్‌ను ఆయన ప్రారంభించారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. మహేశ్వరంలో మలబార్ తయారీ యూనిట్ ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు.డిసెంబర్ 9వ తేదీన తెలంగాణ రైజింగ్-2047 విజన్ డాక్యుమెంట్‌ను ఆవిష్కరించ బోతున్నట్లు ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ప్రకటించారు. రాబోయే వందేళ్ల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఈ విజన్ డాక్యుమెంట్‌ను రూపొందిస్తున్నామన్నారు. మహేశ్వరంలో ఫోర్త్ సిటీ భారత్ ఫ్యూచర్ సిటీని నిర్మించబోతున్నామని పేర్కొన్నారు. ప్రభుత్వాలు మారినా మన పారిశ్రామిక పాలసీలు మార్చలేదని గుర్తు చేశారు. పెట్టుబడులకు మెరుగైన అవకాశాలు కల్పిస్తూ ముందుకు వెళుతున్నామని వివరించారు. పెట్టుబడులను ఆకర్షించడమే కాదు.. వారికి లాభాలు చేకూరేలా రాష్ట్ర ప్రభుత్వం సహకరిస్తుందని పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వంపై నమ్మకం ఉంచి యూనిట్ ఏర్పాటు చేసిన మలబార్ గ్రూప్‌నకు ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి అభినందనలు తెలిపారు. అభివృద్ధిలో తెలంగాణ, తమిళనాడు, కేరళ పోటీపడుతున్నాయని చెప్పారు.

మిగతాద్ది 2 లో

## యశోద ఆస్పత్రికి వెళ్లిన మాజీ సీఎం కేసీఆర్



**హైదరాబాద్:**

భారాస అధినేత, మాజీ సీఎం కేసీఆర్ వైద్య పరీక్షల కోసం యశోద ఆస్పత్రికి వెళ్లారు. కేసీఆర్‌కు వైద్యులు పలు పరీక్షలు చేస్తున్నారు. ఆయన వెంట సతీమణి శోభ, మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు, మాజీ ఎంపీ సంతోష్ వెళ్లారు. గతంలోనూ కేసీఆర్ యశోద ఆస్పత్రికి వెళ్లి పరీక్షలు చేయించుకున్నారు.



## హైదరాబాద్ చేరుకున్న ఏఐసీసీ చీఫ్

### ఎయిర్‌పోర్టులో ఖర్గేకు స్వాగతం పలికిన రేవంత్ తదితరులు

**హైదరాబాద్,జులై 3:**

తెలంగాణ రాష్ట్ర పర్యటనలో భాగంగా ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే గురువారం సాయంత్రం హైదరాబాద్ చేరుకున్నారు. శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌లో దిగిన ఆయనకు సీఎం రేవంత్ రెడ్డితోపాటు మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు స్వాగతం పలికారు. అనంతరం నగరంలోని తాజ్ కృష్ణ హోటల్‌కు ఖర్గే చేరుకున్నారు. అయితే మంత్రి పదవి ఆశించి భంగపడ్డ పలువురు ఎమ్మెల్యేలతో ఖర్గే భేటీ కానున్నారు. అందుకోసం వారికి ఖర్గే అపాయింట్‌మెంట్ ఇచ్చారు.



## కేసీఆర్ తోనే లెక్క... హరీష్ రావు, కేటీఆర్ తో మాకు సంబంధం లేదు: మంత్రి కోమటిరెడ్డి

**హైదరాబాద్ డెస్క్:**

బీఆర్ఎస్ కీలక నేతలు కేటీఆర్, హరీష్ రావులను ఉద్దేశించి ఘాటైన వ్యాఖ్యలు చేశారు మంత్రి కోమటిరెడ్డ్ వెంకట్ రెడ్డి.కేసీఆర్ అసెంబ్లీకి రావాలని.. కేసీఆర్ వస్తే అన్ని అంశాలపై చర్చ జరుపుతామని అన్నారు. హరీష్ రావు, కేటీఆర్ తో తమకు సంబంధం లేదని.. వాళ్ళు లెక్కలోకి రారని.. కేసీఆర్ తోనే లెక్క అని అన్నారు మంత్రి కోమటిరెడ్డి.కేసీఆర్, తాము ఉద్యమంలో పనిచేశామని.. తెలంగాణ ఇచ్చింది కాంగ్రెస్ పార్టీనే అని అన్నారు. హరీష్ రావు ఉత్తి ఎమ్మెల్యే మాత్రమే అని.. డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కాదని అన్నారు

2 లో

## 42 శాతం బీసీ రిజర్వేషన్లు లేకుండా స్థానిక ఎన్నికలు వద్దు: ఎమ్మెల్సీ కవిత



**హైదరాబాద్:**

బీసీ రిజర్వేషన్ల సాధన కోసం జులై 17న రైల్ రోకోకు పిలుపునిచ్చామని భారాస ఎమ్మెల్సీ కవిత తెలిపారు. ప్రధాని వద్దకు అఖిలపక్షాన్ని తీసుకెళ్తామన్న సీఎం ఇంకా స్పందించలేదన్నారు. 42 శాతం బీసీ రిజర్వేషన్లు లేకుండా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించడానికి వీల్లేదని పేర్కొన్నారు. భాజపాపై ఒత్తిడి తీసుకువచ్చేందుకు ఖర్గేకు లేఖ రాస్తున్నట్లు తెలిపారు. "జులై 8 లోపు అఖిలపక్షాన్ని దిల్లీకి తీసుకెళ్లాలి. కాంగ్రెస్‌లోని బీసీ నేతలు రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలి. బీసీ రిజర్వేషన్ల కోసం భారాస సహకరిస్తోంది. గోదావరి-బనకచర్ల విషయంలో ప్రభుత్వం మెతక వైఖరి అవలంబిస్తోంది" అని కవిత అన్నారు.

## 5న బిజెపి అధ్యక్షుడిగా రామచంద్రరావు బాధ్యతలు



**హైదరాబాద్,జులై 3:**

తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికైన రామచంద్రరావు శనివారం పదవీ బాధ్యతలు స్వీకరించబోతున్నారు. శనివారం నాడు అసెంబ్లీకి ఎదురుగా ఉన్న గన్‌పార్క్ వద్ద అమరవీరుల స్థూపానికి నివాళి అర్పించి.. ఉదయం 10 గంటలకు బీజేపీ కార్యాలయంలో అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించే అవకాశం ఉంది. అనంతరం చార్మినార్ దగ్గర ఉన్న భాగ్యలక్ష్మి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేయనున్నారని కమలం పార్టీ వర్గాలు తెలిపాయి.

2 లో



## హైదరాబాద్ లో మరో నాలుగు స్కైవాక్ లు.. ఏ ఏరియాల్లో అంటే..

**హైదరాబాద్ :**

హైదరాబాద్ లో మరో నాలుగు స్కై వాక్ లు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు హెచ్ఎండీఏ కమీషనర్ అహ్మద్. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్, మెట్రోరైలు ఈస్ట్, వెస్ట్ స్టేషన్లతోపాటు రేతిఫైల్, కీస్ హైస్కూల్ బస్టాప్ లను కలిపే విధంగా స్కైవాక్ రూపొందించామని తెలిపారు.



2 లో

## గ్రూప్-1 పిటిషన్లలో ఆరోపణలు అవాస్తవం - హైకోర్టులో టీజీపీఎస్సీ వాదనలు

**హైదరాబాద్:**

తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) గ్రూప్-1 పిటిషన్లపై తెలంగాణ హైకోర్టులో విచారణ కొనసాగుతోంది. భోజన విరామం అనంతరం టీజీపీఎస్సీ తరఫున సీనియర్ న్యాయవాది ఎస్.నిరంజన్‌రెడ్డి వాదనలు వినిపించారు. పరీక్ష రాసిన అభ్యర్థుల సంఖ్య విషయంలో ఎలాంటి తేడా లేదన్నారు. నామినల్ రోల్స్, అభ్యర్థుల వేలిముద్రల ఆధారంగా పూర్తి వివరాలు వెల్లడించినట్లు చెప్పారు.

కరపత్రం తెలుగు దిన పత్రిక
శుక్రవారం జూలై 04 2025

## అంగన్‌వాడీ హెల్పర్లకు శుభవార్త

### టీచర్ ప్రమోషన్ల గిర్ష్ట వయోపరిమితి పెంపు

అంగన్వాడీ హెల్పర్లకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. అంగన్వాడి టీచర్లుగా ప్రమోషన్ పొందే హెల్పర్ల గరిష్ట వయోపరిమితిని పెంచుతూ కీలక నిర్ణయం తీసుకుంది. తాజా నిర్ణయం వల్ల 45 ఏళ్లు దాటిన హెల్పర్లకు ప్రయోజనం చేకూరనుంది. సుమారు 45 నుంచి 50 ఏళ్ల మధ్యలో 4,322 మంది అంగన్వాడీ హెల్పర్లు ఉన్నారు. వీరందరికీ అంగన్వాడీ టీచర్లుగా ప్రమోషన్ దక్కే అవకాశం ఉంది. టీచర్లుగా ప్రమోషన్ పొందాలి అనుకునే అంగన్వాడి హెల్పర్ల గరిష్ట వయసును 50 ఏళ్లకు పెంచే ఫైలుపై మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క సంతకం చేసింది. త్వరలో అధికారిక ఉత్తర్వులు వెలువడే అవకాశం ఉంది. ప్రభుత్వ నిర్ణయంపై మంత్రి సీతక్కకు అంగన్వాడి యూనియన్ లు ధన్యవాదాలు తెలిపారు.

## సూక్ష్మ,చిన్న వ్యాపారులకు రుణాలు మరింత సులువు

### - ముందస్తు చెల్లింపు జరిమానాలకు ఆర్‌బిఐ బ్రేక్

రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సూక్ష్మ, చిన్న వ్యాపారులకు రుణాలు అందుబాటులో ఉండేలా కీలక నిర్ణయం తీసుకుంది. ఈ క్రమంలో జనవరి 1, 2026 నుంచి కొత్తగా ఇచ్చే లేదా పునరుద్ధరించే ఫ్లోటింగ్ రేట్ రుణాలపై బ్యాంకులు, నాన్-బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీలు ముందస్తు చెల్లింపు జరిమానాలు విధించకూడదని ఆర్‌బీఐ తెలిపింది. ఈ నిర్ణయం ఎంఎస్ఇలకు ఆర్థిక సౌలభ్యాన్ని, స్వేచ్ఛను అందించడంలో కీలక పాత్ర పోషిస్తాయి. ఈ నిర్ణయాన్ని ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ మైక్రో అండ్ స్మాల్ / మీడియం ఎంటర్‌ప్రైజెస్ స్వాగతించింది. ఈ విధానం గతంలో రిటైల్ రుణాలపై ముందస్తు చెల్లింపు జరిమానాలను నిషేధించిన ఆర్‌బీఐ ఆదేశానికి అనుగుణంగా ఉంది. రుణ గ్రహీతల హక్కులను కాపాడడం, రుణ మార్కెట్‌లో ఆర్థిక చేరికను ప్రోత్సహించడం పట్ల ఆర్‌బీఐ తన నిబద్ధతను మరోసారి గుర్తు చేసింది. ఈ నిర్ణయం ఓ÷ూఇలకు మరింత సౌలభ్యం, ఆర్థిక స్వేచ్ఛను అందిస్తుందని, దీనివల్ల వ్యాపారులు తమ ఆర్థిక అవసరాలకు అనుగుణంగా మెరుగైన రుణ ఆప్షన్లను ఎంచుకుంటారని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఆర్‌బీఐ తన నోటిఫికేషన్‌లో సూక్ష్మ, చిన్న వ్యాపారాలకు సౌకర్యవంతమైన రుణ సౌలభ్యం చాలా ముఖ్యమని పేర్కొంది. బ్యాంకులు, ఔఃఈఅలు అనుసరిస్తున్న పద్ధతులను తమ పర్యవేక్షణ సమీక్షల్లో గుర్తించినట్లు తెలిపింది. ప్రధానంగా ముందస్తు చెల్లింపు జరిమానాలు రుణగ్రహీతలకు అసౌకర్యాన్ని కలిగించడమే కాక, ఒప్పంద వివాదాలకు కూడా దారితీస్తున్నాయని వెల్లడించింది. కొన్ని బ్యాంకులు, ఔఃఈఅలు రుణ ఒప్పందాల్లో పరిమితి కలిగించే నిబంధనలు చేర్చి, రుణ గ్రహీతలకు తక్కువ వడ్డీ రేట్లు లేదా మెరుగైన సేవల కోసం ఇతర రుణదాతల వైపు మళ్లకుండా అడ్డుకుంటున్నాయని ఆర్‌బీఐ బుధవారం రాత్రి జారీ చేసిన నోటిఫికేషన్‌లో తెలిపింది. ఇలాంటి పద్ధతులు రుణ గ్రహీతల ఎంపిక స్వేచ్ఛను, మార్కెట్‌లో ఆరోగ్యకరమైన పోటీని దెబ్బతీస్తాయని హెచ్చరించింది. ఈ ఆంక్షల నుంచి కొన్ని రకాల రుణదాతలకు మినహాయింపు ఇచ్చారు. స్మాల్ ÷నాన్స్ బ్యాంకులు, రీజినల్ రూరల్ బ్యాంకులు, టైర్3 ప్రైమరీ (అర్బన్) కో ఆపరేటివ్ బ్యాంకులు, రాష్ట్ర, కేంద్ర కో-ఆపరేటివ్ బ్యాంకులు, మిడిల్ లేయర్ ఔఃఈఅలు ఉన్నాయి. దీంతోపాటు ఇప్పటికే రూ.50 లక్షల వరకు రుణాలపై ముందస్తు చెల్లింపు జరిమానాలు విధించకుండా నిషేధించబడ్డాయి. క్యాష్ క్రెడిట్ లేదా ఓవర్ డ్రాఫ్ట్ సౌకర్యాల విషయంలో రుణ గ్రహీత ఒప్పందంలో నిర్దేశిరచిన వ్యవధిలో సౌకర్యాన్ని పునరుద్ధరించ కూడదని బ్యాంకుకు ముందస్తు సమాచారం ఇస్తే, సౌకర్యం గడువు తేదీన రద్దు అయితే, ముందస్తు చెల్లింపు జరిమానాలు వర్తించవని నోటిఫికేషన్ స్పష్టం చేసింది.

## 5న బిజెపి అధ్యక్షుడిగా రామచంద్రరావు బాధ్యతలు

మొదటి పేజీ తరువాయి
ఇటీవల తెలంగాణ భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడిగా మాజీ ఎమ్మెల్సీ రామచంద్రరావు ఏకగ్రీవంగా ఎన్నిక అయ్యారు.బీజేపీ హైకమాండ్ ఆదేశాల మేరకే రామచంద్రరావును పార్టీ చీఫ్ గా ఏకగ్రీవంగా ఎంపిక చేసింది. కానీ, రామచంద్రరావు ఎంపికపై అసంతృప్తి వ్యక్తం చేసిన గోషామహల్ బీజేపీ ఎమ్మెల్యే రాజా సింగ్ నామినేషన్ వేయడానికి ప్రయత్నించినప్పటికీ కౌన్సిల్ సభ్యుల బలం లేకపోవడంతో ఆయన నామినేషన్ తీసుకోలేదు. దీంతో అసంతృప్తితో ఉన్న ఆయన పార్టీకి రాజీనామా చేశారు. అలాగే, అధ్యక్ష రేసులో ఉన్న ఎంపీ ఈటల రాజేందర్, ధర్మపురి అరవింద్, బండి సంజయ్‌లు కమలం పార్టీ హైకమాండ్ ఆదేశాల మేరకు రామచంద్రారావుకు మద్దతు ఇస్తున్నట్లు వెల్లడించారు. దీంతో కిషన్ రెడ్డి స్థానంలో తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా రామచంద్రరావు ఎన్నికయ్యారు. ఆయన శనివారం నాడు పదవీ బాధ్యతలు చేపట్టబోతున్నారు.

## హైదరాబాద్ లో మరో నాలుగు స్కైవాక్ లు.. ఏ ఏరియాల్లో అంటే..

మొదటి పేజీ తరువాయి
కొత్తగా.. కూకట్ పల్లి జేఎన్టీయూ నుంచి మెట్రోస్టేషన్ వరకు, జేఎన్టీయూ నుంచి ప్రగతి నగర్ మార్గంలో వెళ్లేందుకు స్కైవాక్ నిర్మాణం చేపట్టాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఉప్పల్ జంక్షన్ వద్ద ఉప్పల్ వెళ్లే మార్గంలో శ్మశాకవాటిక ఉండడంతో స్కైవాక్ ఏర్పాటు చేయకలేకపోయామని.. దీంతో ప్రమాదాలు జరుగుతుండడంతో అక్కడ కూడా స్కైవాక్ ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు.మెహిదీపట్నం స్కైవాక్ ను ఆగస్టు 15న ప్రారంభిస్తామని.. ఆదాయ వనరులు పెంచుకోవడానికి కొత్తగా కంది, ఫసల్ వాడీ, పెద్ద కంజర్లలో హెచ్ఎండీఏ లేఅవుట్లను అభివృద్ధి చేయాలని నిర్ణయించామని అన్నారు కమీషనర్ అహ్మద్. హెచ్ఎండీఏ పరిధిలోని ప్రభుత్వ, అసైన్డ్ భూములను సేకరించి పెద్ద పెద్ద లేఅవుట్లు చేయాలని భావిస్తున్నట్లు తెలిపారు అహ్మద్.హెచ్ఎండీఏ మాస్టర్ ప్లాన్-2050 పనులు 2026 మే వరకు పూర్తి చేస్తామని.. మాస్టర్ ప్లాన్ కు సంబంధించిన కాంప్రహెన్సివ్ మొబిలిటీ ప్లాన్, ఎకానమిక్ డెవలప్మెంట్ ప్లాన్, బ్లూ, గ్రీన్ ఇన్ ఫ్రా స్ట్రక్చర్ ప్లాన్ పనులు జరుగుతున్నాయని అన్నారు.హెచ్ఎండీఏ పరిధిలో భవన నిర్మాణాలు, లేఅవుట్లు, ఆక్యూపెన్సీ సర్టిఫికెట్లకు సంబంధించిన ఫైళ్లు పెండింగ్ లో ఉన్నాయని... జరుగుతున్న ప్రచారం అవాస్తవమని స్పష్టం చేశారు. HMDA పరిధిలో 19 కొత్త పార్కులను ఏర్పాటు చేయడానికి స్థలాలను గుర్తించామని తెలిపారు కమీషనర్ అహ్మద్.

## కస్టమర్లకు అలర్ట్.. ఆ 2 రోజులు యూపీఐ సేవలు పనిచేయవ్..

మొదటి పేజీ తరువాయి
వివరాల్లోకి వెళితే మెయింటెనెన్స్ కారణంగా జూలై 3 , 2025 అలాగే జూలై 4, 2025 నాడు కస్టమర్లు తమ సేవల నిలిపివేతను ఎదుర్కోవాల్సి ఉంటుందని చెప్పారు. ఇందులో భాగంగా జూలై 3 రాత్రి 11 గంటల 45 నిమిషాల నుంచి జూలై 4 తెల్లవారుజామున 1 గంట 15 నిమిషాల వరకు అంటే 90 నిమిషాల పాటు సేవల్లో డౌన్ టైమ్ ఉంటుందని అలర్ట్ చేసింది. బ్యాంక్ వెల్లడించిన సమయంలో యూపీఐ చెల్లింపులు, హెచ్డీఎఫ్సీ బ్యాంక్ మొబైల్ బ్యాంకింగ్ యాప్, గూగుల్ పే, వాట్సాప్ పే, పేటీఎం సహా ఇతర యూపీఐ చెల్లింపు యాప్స్ ద్వారా కూడా హెచ్డీఎఫ్సీ బ్యాంక్ కస్టమర్లు తమ ఖాతా నుంచి ఎలాంటి చెల్లింపులను చేయలేరని బ్యాంక్ స్పష్టం చేసింది. ఈ సమయంలో రూపే క్రెడిట్ కార్డ్ ద్వారా యూపీఐ చెల్లింపుల్లో కూడా అంతరాయాలు ఉంటాయని బ్యాంక్ వెల్లడించింది.బ్యాంక్ పైన పేర్కొన్న సమయంలో PayZapp వాలెట్ నుంచి చెల్లింపులు నిరంతరాయంగా చేసుకోవచ్చని చెప్పింది. అలాగే ఈ సమయంలో నెట్ బ్యాంకింగ్, ఏటీఎం సేవలు, క్రెడిట్ అండ్ డెబిట్ కార్డ్ చెల్లింపులు సాధారణంగానే పనిచేస్తాయని స్పష్టం చేసింది. అయితే జూలై 4 తెల్లవారుజామున 1.15 గంటల తర్వాత మాత్రం యూపీఐ సేవలు తిరిగి పునరుద్ధరించబడతాయని బ్యాంక్ చెప్పింది. అలాగే కస్టమర్లకు బ్యాంకింగ్ సేవలను మెరుగుపరిచేందుకే ఈ మెయింటెనెన్స్ బ్రేక్ తీసుకుంటున్నట్లు ముందస్తు సమాచారంలో చెప్పింది బ్యాంక్.

## ఫార్ములా ఈ కార్ రేసు కేసులో IAS అరవింద్ కుమార్ కు మరోసారి ఏసీబీ నోటీసులు

మొదటి పేజీ తరువాయి
ఈ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇటీవల ఇచ్చిన వాంగ్మూలం ఆధారంగా అరవింద్ కుమార్ ను పోలీసులు ప్రశ్నించనున్నట్లు తెలుస్తోంది.
కాగా, గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో హైదరాబాద్ లో ఫార్ములా ఈ కార్ రేసింగ్ పోటీలు నిర్వహించిన విషయం తెలిసిందే. ఫార్ములా ఈ కార్ రేస్ వ్యవహారంలో అవకతవకలు జరిగాయని.. నిబంధనలకు విరుద్ధంగా నిధుల చెల్లింపు జరిగిందన్న అభియోగాలపై ఏసీబీ కేసు నమోదు చేసింది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఏ1, ఐఏఎస్ అధికారి అర్వింద్ కుమార్ ఏ2, హెచ్ఎండీఏ మాజీ చీఫ్ ఇంజినీర్ బీఎల్ఎన్ రెడ్డిని ఏ3 నిందితులుగా చేర్చారు. ఇప్పటికే కేటీఆర్, అరవింద్ కుమార్, బీఎల్ఎన్ రెడ్డిలను ఏసీబీ విచారించింది. 2025, జూన్ లో కేటీఆర్ ను ఏసీబీ రెండోసారి విచారించింది. కేటీఆర్ ఇచ్చిన స్టేట్మెంట్ ఆధారంగా ఐఏఎస్ అరవింద్ కుమార్ కు ఏసీబీ నోటీసులు ఇచ్చినట్లు సమాచారం.

## గ్రూప్-1 పిటిషన్లలో ఆరోపణలు అవాస్తవం

### - హైకోర్టులో టీజీపీఎస్సీ వాదనలు

మొదటి పేజీ తరువాయి
“కోఠిలోని ఓ కేంద్రంలో పరీక్ష రాసిన వారే ఎక్కువ మంది ఎంపికయ్యారనేది అవాస్తవం. అక్కడ ఉన్న రెండు కేంద్రాలలో 1500 మంది అభ్యర్థులు మెయిన్స్ రాశారు. మిగతా పరీక్షా కేంద్రాల్లో రాసిన వాళ్లలో అంతకంటే ఎక్కువ మందే ఎంపికయ్యారు. కోఠిలోని రెండు కేంద్రాలను కేవలం మహిళలకు కేటాయించడంతో సౌకర్యాలను మాత్రమే పరిగణనలోకి తీసుకున్నాం. ఉద్యోగానికి ఎంపిక కాని అభ్యర్థులు ఏవేవో అనుమానాలతో పిటిషన్లు దాఖలు చేశారు. వారు చేస్తోన్న ఆరోపణల్లో ఎలాంటి వాస్తవాలు లేవు. కేవలం అపోహలు మాత్రమే గ్రూప్ 1కు ఎంపికైన తెలుగు మీడియం అభ్యర్థులు 9.95 శాతం, ఆంగ్ల మాధ్యమం అభ్యర్థులు 89.88 శాతం, ఉర్దూ మాధ్యమంలో 0.1 శాతంగా ఉన్నారు. ఏపీలో రెండేళ్ల క్రితం నిర్వహించిన ఏపీపీఎస్సీ పరీక్షల్లోనూ ఆంగ్ల మాధ్యమ అభ్యర్థులే ఎక్కువగా ఉన్నారు. టీజీపీఎస్సీకి తెలుగు, ఇంగ్లిష్, ఉర్దూ మాధ్యమ అభ్యర్థుల పట్ల ఎలాంటి వివక్ష లేదు. అందరికీ నిపుణులు ఎంపిక చేసిన అంశాల ఆధారంగా మార్కులు వేశారు”అని కోర్టుకు తెలిపారు.

## కేసీఆర్ తోనే లెక్క... హరీష్ రావు, కేటీఆర్ తో మాకు సంబంధం లేదు: మంత్రి కోమటిరెడ్డి

మొదటి పేజీ తరువాయి
కోమటిరెడ్డి.ప్రతిపక్ష నేతగా కేసీఆర్ అసెంబ్లీకి వచ్చి తమ తప్పు ఒప్పులను చెప్పాలని అన్నారు. కేసీఆర్ సలహాలు ఇస్తే స్వీకరిస్తామని.. తప్పులను చూపిస్తే సరిదిద్దుకుంటామని అన్నారు. కేసీఆర్ తోనే తమకు లెక్క అని.. హరీష్ రావు ఎవరో నాకు తెలీదని అన్నారు. రాష్ట్రంలో ట్రాఫిక్ సమస్యపై ప్రెస్ మీట్ లో మాట్లాడిన మంత్రి కోమటిరెడ్డి ఈమేరకు కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో ట్రాఫిక్ రద్దీగా ఉన్న రోడ్లను గుర్తించి ప్రేయార్టీ బేస్ పై హ్యామ్ మోడల్ లో రోడ్లను వేయాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలిపారు. సీఎంతో చర్చ జరిపి ఈ నెలాఖరు వరకు 15 ప్యాకేజీలు వరకు సెప్టెంబర్ లో పనులు మొదలు పెట్టాలని భావిస్తున్నట్లు తెలిపారు కోమటిరెడ్డి.
దేశ వ్యాప్తంగా 12 రాష్ట్రాల్లో హ్యామ్ మోడల్ రోడ్లు వేశారని.. రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటికే 6వేల 500 కోట్ల రూపాయలను రోడ్ల కోసం విడుదల చేశామని అన్నారు. రూ. 15వందల కోట్లతో అప్రోచ్ రోడ్లు లేకుండా గ్రామాలకు లింక్ బ్రిడ్జ్ లు గత ప్రభుత్వం కట్టిందని అన్నారు కోమటిరెడ్డి. రూ. 350 కోట్లతో అప్రోచ్ రోడ్లను వేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని తెలిపారు. సింగిల్ రోడ్లను పునరుద్ధరణ చేయాలని నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు మంత్రి కోమటిరెడ్డి.
వచ్చే ఎన్నికల నాటికి పెండింగ్ రోడ్లు, హ్యామ్ రోడ్లను పూర్తి చేసి..దేశానికి ఆదర్శంగా నిలుస్తామని స్పష్టం చేశారు. రోడ్డు ప్రమాదాల ద్వారా మరణించే వారి సంఖ్యలో ప్రపంచంలోనే ఇండియా మొదటిదని.. దేశంలో తెలుగు రాష్ట్రాలు మొదటి స్థానాల్లో ఉన్నాయని అన్నారు. విజయవాడ రూట్ లో ఆక్సిడెంట్ బ్లాక్ స్పాట్ ను గుర్తించామని.. పనులు నడుస్తున్నాయని అన్నారు. కేసీఆర్ కాంట్రాక్టర్లకు రూ. 3400 కోట్ల రూపాయల బకాయిలు పెట్టి వెళ్ళిపోయారని.. గడిచిన ఐదేళ్లుగా ఒక్క రోడ్డు కూడా వెయ్యలేదని అన్నారు కోమటిరెడ్డి.
ట్రిపుల్ ఆర్ పై నితిక్ గడ్కారీ, ప్రధాన మంత్రి ని కలుస్తానని.. ట్రిపుల్ ఆర్ కోసం 96 శాతం ల్యాండ్ అక్విజిషన్ చేశామని.. కొత్త టెండర్లు పిలుస్తామని అన్నారు కొమటిరెడ్డి. సదరన్ పార్ట్ ట్రిపుల్ ఆర్ ప్రాసెస్ త్వరలోనే మొదలు పెడతామని.. రీజినల్ రింగ్ రోడ్డు ను మూడేళ్లలో పూర్తి చేయాలని టార్గెట్ పెట్టుకున్నామని అన్నారు. 40:60 శాతం ప్రకారం హ్యామ్ రోడ్లు NHA మోడల్ లో అందుబాటులోకి రాబోతున్నాయని.. హ్యామ్ రోడ్లలో టోల్ అనే ప్రసక్తే లేదని.. కేవలం రెండు రూట్ లలో మాత్రమే టోల్ ప్రపోజల్ ఉందని అన్నారు కోమటిరెడ్డి.

## రాబోయే ఐదేళ్లలో భారత్-ఘనాల మధ్య రెట్టింపు వాణిజ్యం

మొదటి పేజీ తరువాయి
అటు, సంస్కృతి, సాంప్రదాయ వైద్యం తోపాటు పలు రంగాల్లో సహకారాన్ని అందించే నాలుగు ఒప్పందాలపై ఇరు దేశాలు సంతకం చేశాయి. అనంతరం ఘనా పార్లమెంటును సందర్శించి సభ్యులను ఉద్దేశించి ప్రధాని మోదీ ప్రసంగించారు. ఈ గౌరవనీయమైన సభలో ప్రసంగించడం తనకు చాలా గౌరవంగా ఉందన్న మోదీ.. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య ప్రతినిధిగా, 1.4 బిలియన్ల భారతీయుల సద్భావన, శుభాకాంక్షలను తీసుకువచ్చానని అన్నారు. బుధవారం సాయంత్రం తన ప్రియ స్నేహితుడు, అధ్యక్షుడు జాన్ మహామా నుంచి ఘనా జాతీయ అవార్డును స్వీకరించడం హృదయపూర్వక అనుభవమని మోదీ సభకు చెప్పారు. భారతదేశం ప్రజాస్వామ్యానికి తల్లని చెప్పిన మోదీ.. మనకు, ప్రజాస్వామ్యం కేవలం ఒక వ్యవస్థ మాత్రమే కాదన్నారు. ఇది మన ప్రాథమిక విలువలలో ఒక భాగమని చెప్పుకొచ్చారు. భారతదేశంలో 2,500 కంటే ఎక్కువ రాజకీయ పార్టీలు, వివిధ రాష్ట్రాలను పరిపాలించే 20 వేర్వేరు పార్టీలు, 22 అధికారిక భాషలు, వేలాది మాండలికాలు ఉన్నాయని మోదీ చెప్పారు. భారతదేశానికి వచ్చిన ప్రజలను ఎల్లప్పుడూ హృదయపూర్వకంగా స్వాగతించడానికి ఇదే కారణమని ప్రధాని అన్నారు.'ఇవాళ మన దార్శనికుడు, రాజనీతిజ్ఞుడు, ఘనా బిడ్డ డాక్టర్ క్వామే న్క్రుమాకు నివాళులర్పించే గౌరవం నాకు లభించిందని' అన్నారు. ఘనా పర్యటలో ప్రధాని మోదీ ఆ దేశ అత్యున్నత పురస్కారాన్ని అందుకున్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విశిష్ట రాజనీతి, ప్రభావవంతమైన ప్రపంచ నాయకత్వానికి గుర్తింపుగా ఆ దేశ అధ్యక్షుడు జాన్ డ్రామణి మహామా చేతుల మీదుగా ఘనా జాతీయ గౌరవం 'ఆర్డర్ ఆఫ్ ది స్టార్ ఆఫ్ ఘనా' పురస్కారాన్ని అందుకున్నారు. 1.4 బిలియన్ల భారతీయుల తరపున ఈ అవార్డును
స్వీకరిస్తున్నానని చెప్పిన మోదీ.. ఈ గౌరవాన్ని భారతదేశ యువత ఆకాంక్షలు, సాంస్కృతిక, సంప్రదా యాలు, వైవిధ్యం, ఇంకా ఘనా - భారత్ మధ్య చారిత్రక సంబంధాలకు అంకితం చేశారు. ఈ గౌరవాన్ని అందించినందుకు ఘనా ప్రజలకు, ప్రభుత్వానికి ప్రధాని మోదీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ దేశంలో పర్యటించడం తనకు లభించిన గౌరవమని హర్షం వ్యక్తంచేశారు. ఘనా ప్రజాస్వామ్య స్ఫూర్తిని చాటుతోందని కొనియాడారు. రెండో ప్రపంచయుద్ధం తర్వాత ఏర్పడిన ప్రపంచక్రమం వేగంగా మారుతోంది. సాంకేతికతలో విప్లవం, గ్లోబల్‌సౌత్‌లో ఎదుగుదల ఆ మార్పునకు దోహదం చేస్తున్నాయి. గ్లోబల్‌సౌత్ గళం వినిపించకుండా ఆ పురోగతి సాధ్యంకాదు అన్నారు. 2047నాటికి భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా మార్చాలని మా ప్రజలు సంకల్పంతో ఉన్నారు. బలమైన భారత్.. సుస్థిరమైన ప్రపంచానికి దోహదం చేస్తుంది. ఆఫ్రికా అభివృద్ధి దిశగా చేసే ప్రయాణంలో మా సహాయాన్ని అందిస్తాం. మన దేశాల పురోగతికి పరస్పరం సహకరించు కుందామని మోదీ పిలుపునిచ్చారు. జీ20కి భారత్ సారథ్యం వహిస్తోన్న తరుణంలోనే ఆ గ్రూప్‌లో ఆఫ్రికా యూనియన్ శాశ్వత సభ్యత్వం పొందడం ఆనందకరమని వ్యాఖ్యానించారు. ఈ పర్యటనలో భాగంగా రెండు దేశాల మధ్య పరిశోధన, అభివృద్ధి, ఔషధ తదితర రంగాలకు సంబంధించిన ఒప్పందాలు కుదిరాయి. గత మూడు దశాబ్దాల్లో భారత ప్రధాని ఒకరు ఘనాను సందర్శించడం ఇదే ప్రథమం.

## పెట్టుబడుల ఆకర్షణలో ముందున్న తెలంగాణ

మొదటి పేజీ తరువాయి
మహేశ్వరంలో ఇండస్ట్రియల్ పార్కు, 'మలబార్ జెమ్స్ అండ్ జ్యువెలరీ' తయారీ యూనిట్‌ను మంత్రి శ్రీధర్‌బాబుతో కలిసి సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించారు.
‘పెట్టుబడులను ఆకర్షించడంలో తెలంగాణ ముందుంది. హైదరాబాద్‌కు దేశంలో మరే నగరంతోనూ పోటీ లేదు.. ప్రపంచ నగరాలతోనే పోటీ. రానున్న వందేళ్లను దృష్టిలో పెట్టుకుని విజన్-2047 ప్రణాళికను రూపొందించుకున్నాం. నగర అభివృద్ధి కోసం దేశ, విదేశాలకు చెందిన కన్‌స్టలెంట్స్ పనిచేస్తున్నాయి. పెట్టుబడిదారులకు రక్షణ కల్పించి వారి వ్యాపారం లాభాల్లో సాగేలా సహకరిస్తున్నాంఅని సీఎం తెలిపారు.
అంతకుముందు మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ తెలంగాణలో తయారీ రంగం అభివృద్ధి ఎక్కువగా ఉందని.. 9 శాతానికి పైగా వృద్ధి సాధిస్తోందని చెప్పారు. గ్రీన్ ఇండస్ట్రియల్, నూతన ఎంఎస్ఎంఈ పాలసీ-2025ను ప్రభుత్వం ఆమోదించిందని తెలిపారు. రాష్ట్రంలో కొత్త పరిశ్రమల ఏర్పాటుకు 4,200 దరఖాస్తులు వచ్చాయన్నారు. 15 రోజుల్లోనే 98 శాతం దరఖాస్తులను పరిష్కరిస్తున్నామని చెప్పారు. సింగిల్ విండో విధానంలో పారదర్శకంగా, వేగంగా అనుమతులు ఇస్తున్నామన్నారు.

## హైదరాబాద్ చేరుకున్న ఏఐసీసీ చీఫ్

మొదటి పేజీ తరువాయి
కాగా, ఆది శ్రీనివాస్, బాలు నాయక్, మల్‌రెడ్డి రంగారెడ్డి, ప్రేమ్ సాగర్ రావు, సుదర్శన్ రెడ్డి, తదితరులు ఇప్పటికే తాజ్ కృష్ణా హోటల్‌కు చేరుకున్నారు. అలాగే తెలంగాణ విద్యా కమిషన్ ఛైర్మన్ ఆకునూరి మురళీ, అగ్రికల్చర్ యూనివర్సిటీ వీసీ అల్దాస్ జానయ్య సైతం ఖర్గేతో భేటీ కానున్నారు. శుక్రవారం నగరంలోని ఎల్బీ స్టేడియంలో పార్టీ కార్యకర్తలతో భారీ సభ జరగనుంది. ఈ సభకు మల్లికార్జున ఖర్గే ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. ఆ సందర్భంగా పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేసేందుకు క్యాడర్‌కు ఆయన దిశానిర్దేశం చేయనున్నారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి భారీగా కేడర్‌ను ఈ సభకు తరలించేందుకు
ఇప్పటికే ఏర్పాట్లు పూర్తి చేశారు. మరోవైపు శుక్రవారం జరగనున్న ఈ సభకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసింది.

## డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు తాళం వేయడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేసిన బిజెపి నాయకులు



**కరపత్రం ప్రతినిధి బాన్సువాడ జులై 03**
బాన్సువాడ మండలంలోని దేశాయిపేట్ గ్రామ శివారులోని డబుల్ బెడ్ రూమ్ కాలనీలో గురువారం 6 ఇండ్లకు రెవెన్యూ అధికారులు తాళం వేయడం పట్ల డబుల్ బెడ్ రూమ్ నివాసపు లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నివాసులు మాట్లాడుతూ కొంతమంది వ్యవసాయ పనులు, ఆసుపత్రులకు, వారాంతపు సంతకు వెళ్లారని చెబుతున్న రెవెన్యూ అధికారులు ఇండ్లకు తాళాలు వేయడం పట్ల గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. సంఘటనకు సంబంధించిన పూర్తి విషయాలు తెలుసుకున్న బిజెపి నాయకులు దేశయిపేట్ గ్రామానికి చేరుకొని తాళాలు వేసిన ఇండ్లను పరిశీలించారు.ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ రెవిన్యూ అధికారులు సమగ్ర విచారణ చేపట్టి నివాసముంటున్న వారికి వెంటనే తాళాలు అందివాలని లేని పక్షంలో బిజెపి ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామన్నారు. రెవెన్యూ అధికారులు గ్రామానికి ఒకలాగా కాకుండా బాన్సువాడ పట్టణంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లపై సమగ్ర విచారణ చేపట్టి నిజమైన లబ్ధిదారులకు న్యాయం చేయాలన్నారు. ఇట్టి విషయమై తహసిల్దార్ వరప్రసాద్ వివరణ కోరగా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లపై ఫిర్యాదులు రావడంతో నివాసము లేని వారి ఇంటికి తాళాలు వేయడం జరిగిందని, నివాసముంటున్న వారు దరఖాస్తు ఇచ్చినట్లయితే విచారణ చేపట్టి వారికే ఇండ్లను అందిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు పైడిమల్ లక్ష్మీనారాయణ,అసెంబ్లీ కన్వీనర్ గుడుగుట్ల శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు కొనాల గంగారెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు తూప్తి ప్రసాద్, అందే చిరంజీవి కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత ప్రమాణాలు పాటించాలి... ట్రాఫిక్ ఏసీపీ మస్తాన్ అలీ..





**కరపత్రం ప్రతినిధి బోధన్ జులై 03..**
ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత ప్రమాణాలు పాటించాలని ట్రాఫిక్ ఏసీపీ మస్తాన్ అలీ సూచించారు. గురువారం పట్టణంలోని ఓ ప్రైవేటు కళాశాలలో విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ట్రాఫిక్ ఏసీపీ మస్తాన్ అలీ విచ్చేశారు. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత ప్రమాణాలు పాటించాలని ఆయన పేర్కొన్నారు. మైనర్లు వాహనాలు నడపరాదని తెలిపారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పక ధరించాలని సూచించారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే చట్ట పరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సీఐ చందర్ రాథోడ్, అధ్యాపకులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## దరువు అంజన్నకు ఘన సన్మానం





– ప్రభుత్వానికి నిబద్ధుడనై పనిచేస్తా.. – దరువు అంజన్న...

**కరపత్రం ప్రతినిధి కుత్బుల్లాపూర్, జూలై 03 :**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారుడు,ప్రజా సేవకుడు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు దరువు అంజన్నను సాంస్కృతిక శాఖ సలహాదారునిగా నియమించడం పట్ల పలు ప్రజాసంఘాలు హర్షం వ్యక్తం చేశాయి.ఈ సందర్భంగా దరువు అంజన్నను శాలువాతో సత్కరించి ఆయన చేసిన సేవలను మునుముందు చేయబోయే సేవలను గుర్తు చేశారు.గత ప్రభుత్వం ఉద్యమకారులను పట్టించుకోకపోయినా కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం ఉద్యమకారులను ప్రజా కళాకారులను గుర్తించడం హర్షించదగ్గ విషయమని అన్నారు.సురారం అంబేద్కర్ భవన్ లో డా"బీఆర్ అంబేద్కర్,బాబు జగ్జీవన్ రావు విగ్రహ ప్రాంగణంలో దళిత సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో దళిత సంఘాల ఐక్య వేదిక కమిటీ చైర్మన్ డా"అవిజే జేమ్స్,డా.బుధాల అమర్ బాబు,కార్యదర్శి అనుమకొండ ప్రేమ్ కుమార్,మరియు ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు బూరు రవి,కోశాధికారి మట్ట నర్సింహులు,భవన పరి రక్షణ కమిటీ చైర్మన్ కాటం దేవయ్య,ఆర్పీఐ ఇంచార్జ్ బాన్సువాడ సాంబ,కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం

– సైనిక గ్రూప్...
– పోస్టర్ ఆవిష్కరించిన సిఐ భరత్ కుమార్...






**కరపత్రం ప్రతినిధి కుత్బుల్లాపూర్ జూన్ 03 :**
సూరారం పోలీస్ స్టేషన్ సీఐ భరత్ కుమార్ చేతుల మీదుగా సైనిక గ్రూప్ డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం అనే పోస్టర్ ను ఆవిష్కరణ చేశారు.నవాబు పేట ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు గంజాయి మత్తు పదార్థాలపైన బెట్టింగ్ యాప్స్ పైన అవగాహన సదస్సు నిర్వహించి,ప్రతి ఒక్క విద్యార్థి కూడా డ్రగ్స్ మాయలో పడకుండా ఉండాలన్నారు.మాదక ద్రవ్యాలను ఎట్టి పరిస్థితుల్లో సహించదని బెట్టింగ్ యాప్స్ కి ప్రతి ఒక్కరు కూడా దూరంగా ఉండాలని పేర్కొన్నారు.మన భారతదేశంలో ఉన్న ప్రతి స్త్రీకి మనం ఒక వెన్నుదన్నుగా నిలవాలన్నారు.స్త్రీలు ఎక్కడ పూజింపబడతారో దేవతలు అక్కడ సంచరి మన భారతదేశంలో ఉన్నటువంటి ప్రతి ఒక్క ఆడబిడ్డకు మనం ధైర్యంగా ఉండాలని తెలిపారు.మనమంతా కలిసి భారతదేశాన్ని డ్రగ్స్ రహిత సమాజంగా నిర్మిద్దామని సూచించారు.మీ దృష్టికి మత్తు పదార్థాలను స్వీకరిస్తున్నట్టు ఎవరైనా కనిపిస్తే వెంటనే మీ సంబంధిత పోలీస్ స్టేషన్ కి సమాచారం ఇవ్వండని,లేదంటే డయల్ తెలంగాణ పోలీస్ 122కు కాల్ చేసి సమాచారాన్ని తెలపండని కోరారు.అలాగే మిలటరీ,డిఫెన్స్ జాబ్స్ కి,తెలంగాణ స్టేట్ పోలీస్ జాబ్స్ కి ప్రిపేర్ అయ్యే ప్రతి ఒక్క అభ్యర్థికి కూడా మా సైనిక గ్రూప్ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.ఇప్పటిదాకా సైనిక గ్రూపులో రెండు తెలుగు రాష్ట్రాల నుంచి 8,000 మందికి పైగా కోచింగ్ తీసుకోవడం జరుగుతుందన్నారు.అలాగే ఇప్పటిదాకా 175 మందికి పైగా ఉద్యోగం సాధించారు.10 th అయిపోగానే ఎవరు కూడా చెడు దారుల వెళ్ళకూడదు డిఫెన్స్ పట్ల వెళ్లాలి అని మీకు ఆసక్తి ఉంటే ప్రతి ఒక్క విద్యార్థికి కూడా మేం సపోర్ట్ చేస్తాం అలాగే 60 రోజులకు ఒకసారి 30 మంది విద్యార్థులకి ఉచితంగా ఫిజికల్ కోచింగ్ అండ్ హాస్టల్ భోజన వసతి కూడా కల్పిస్తాం అని జనగామ జిల్లా ఇన్చార్జ్ పండు తెలియజేయడం జరిగింది.కావున ప్రతి ఒక్క అభ్యర్థి కూడా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోండి ఎవరు కూడా మీ సమయాన్ని వృధా చేసుకోకండి.ఈ కార్యక్రమంలో సైనిక గ్రూప్ వ్యవస్థాపకులు లోకేష్, శివకుమార్, ప్రసాద్, సంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ అలిగే నర్సింగ్, సైనిక గ్రూప్ టీమ్ మెంబర్స్ పాల్గొనడం జరిగింది.

## గురిజాల హైలెవల్ బ్రిడ్జి వంతెనకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే దొంతి



– హర్షం ప్రకటించిన "గురిజాల ఉద్యోగుల ఐక్యవేదిక"





**కరపత్రం ప్రతినిధి నర్సంపేట జూలై 03**
గురిజాల: నర్సంపేట మండలం గురిజాల గ్రామంలో పెద్దం చెరువు వద్ద శిథిలావస్థలోనున్న గురిజాల నుండి నర్సంపేట పట్టణానికి వెళ్లే ప్రధాన రహదారి మార్గంలో లోలెవల్ వంతెన స్థానంలో 3.20 కోట్ల రూపాయలతో హైలెవల్ బ్రిడ్జి నిర్మాణం కొరకు నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి గురువారం కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేయడం పట్ల "గురిజాల ఉద్యోగుల ఐక్యవేదిక" వ్యవస్థాపక అధ్యక్షులు గొలనకొండ వేణు, ప్రధాన కార్యదర్శి చుక్క రాజేందర్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు.గత కొన్ని సంవత్సరాల నుండి పెద్దం చెరువు లోలెవల్ వంతెన ప్రమాదకర పరిస్థితులలో నీటి ఉధృతితో రాక పోకలు నిలిచిపోయి ఆరు గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని వారు గుర్తు చేశారు. ఎమ్మెల్యే దొంతి శంకుస్థాపనతో ఆ కష్టాలు తీరానున్నాయని తెలిపారు. అదే విధంగా గురిజాల గ్రామం నుండి కోనాపురం వెళ్ళుటకు గ్రామ ప్రజలు, రైతులు రోడ్డు లేక అవస్థలు పడేవారని, దాన్ని కూడా మహేశ్వరం క్రాస్ నుండి గురిజాల, ఎంపీటీసీ రోడ్ మీదుగా కోనాపురం వెళ్ళుటకు 3.10 కోట్లతో బీటీ రోడ్డుకు కూడా శంకుస్థాపన చేయడం వారు సంతోషం వెలిబుచ్చారు. గురిజాల గ్రామంలోఇంకా సీసీ రోడ్లు కాక మిగిలిపోయిన వీధులన్నీ వర్షా కాలంలో బురదమయం అయ్యి ఆ వాడ ప్రజలు చాలా భాధలు పడుతున్నారని, వాటన్నిటినీ కూడా పెద్ద మనస్సుతో సీసీ రోడ్లు వేయిస్తే మరింత సంతోష పడుతామని ఎమ్మెల్యే మాధవరెడ్డికి వేణు, రాజేందర్ గౌడ్ విజ్ఞప్తి చేశారు.

## రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి సభ ప్రాంగణాన్ని పరిశీలించి పలు సూచనలు చేసిన - ఎమ్మెల్యే డా మురళీ నాయక్





**కరపత్రం ప్రతినిధి మహబూబాబాద్ జూలై 03**
ఈ నెల 06న పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన కార్యక్రమానికి మహబూబాబాద్ నియోజకవర్గనికి విచ్చేస్తున్న సందర్భంగా గురువారం సభ ఏర్పాట్లను మహబూబాబాద్ శాసనసభ్యులు డా భూక్యా మురళీ నాయక్ , డిసిసి అధ్యక్షులు జన్నా రెడ్డి భరత్ చందర్ రెడ్డి , డీఎస్పీ, సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా మురళీ నాయక్ మాట్లాడుతూ..సభకి వచ్చే ప్రజలకి ఎలాంటి అసౌకర్యం కలగకుండా నీడ ఉండేలా హ్యాంగర్స్ ఏర్పాటు చేయాలని, త్రాగు నీరు, చల్లని త్రాగునీరు ఏర్పాటు చేయాలని తెలిపారు. అధికంగా వాహనాలు వస్తాయి కాబట్టి ట్రాఫిక్ ని నియంత్రించాలని పార్కింగ్ స్థలాలకి అప్రోచ్ రోడ్లు శనివారంలోగా పూర్తి చేయాలని అన్నారు తదుపరి ఎమ్మెల్యే నివాసం నందు అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో అధికారులకు పలుసూచనలు చేసారు ప్రజలకు మజ్జిగ, చల్లని త్రాగునీరు అందుబాటులో ఉండాలన్నారు.పోలీసు బందోబస్త్, ట్రాఫిక్ నియంత్రణ చాల ముఖ్యమన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు,మండల నాయకులు,పట్టణ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, అధికారులు, కార్యకర్తలు,స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు

## డ్రైనేజీ నిర్మాణ పనులను పరిశీలించిన కార్పొరేషన్ చైర్మన్ కాసుల

**కరపత్రం ప్రతినిధి బాన్సువాడ జులై 03**



బాన్సువాడ పట్టణంలోని ప్రధాన రహదారికి ఇరువైపులా జరుగుతున్న డ్రైనేజీ నిర్మాణ పనులను గురువారం రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాన రహదారికి ఇరువైపులా డ్రైనేజీ నిర్మాణాన్ని చేపట్టాలని, డ్రైనేజీ ఎత్తు పెంచి వర్షపు నీరు, డ్రైనేజీ నీరు నిలవకుండా చూడాలని హైవే రోడ్డు నిర్మాణ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ జంగం గంగాధర్, జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షులు కాలేక్, హైవే ప్రాజెక్టు మేనేజర్ ఆంజనేయులు, నాయకులు ఎజాస్ తదితరులు

## గ్రామీణ బంద్‌ను జయప్రదం చేయండి.

**కరపత్రం ప్రతినిధి బాన్సువాడ జూలై 03**
జూలై 9 న జరిగే గ్రామీణ భారత్ బంద్ ను జయప్రదం చేయాలని తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) మండల అధ్యక్షా, కార్యదర్శులు చిక్కుల శ్రీను గంటా శ్రీనివాసరావు పిలుపునిచ్చారు.మండల కేంద్రంలోని ఎంపిడివో కార్యాలయంలో ఎంపీడీవో ఎస్ వి సత్యనారాయణ, ఎంపీఓ వెంకటేశ్వర్లు లకు సమ్మె నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోర్టులను వెంటనే రద్దు చేయాలని, కార్మికులుగా రక్షణగా ఉన్న 29 కార్మిక చట్టాలను రక్షించాలని రాజ్యాంగా హక్కులను హక్కులను పరిరక్షించుకోవాలని,కాంగ్రెస్ ప్రభుత్వం బిజెపి తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోర్టులను తెలంగాణ రాష్ట్రంలో అమలు చేయాలని చూస్తుందని ఇటువంటి నిర్ణయాన్ని తక్షణమే రాష్ట్ర ప్రభుత్వ వెనక్కి తీసుకోవాలని, గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని,గ్రామ పంచాయతీ కార్మికులకు రక్షణ కిట్లు తక్షణమే అందజేయాలని,పంచాయతీ పెండింగ్ వేతనాలు వెంటనే ఇవ్వాలని,ఈఎస్ఐ,పీఎఫ్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో వర్క రుక్మధరావు,సాయి రత్న, కొక్కెర గడ్డ సతీష్,కనకం చిన్నయ్య పాల్గొన్నారు.

కరపత్రం
తెలుగు దిన పత్రిక
శుక్రవారం జూలై 04 2025

# అశ్వారావుపేట మున్సిపాలిటీ ని అందంగా తీర్చిదిద్దాలి

- అశ్వారావుపేట నియోజకవర్గ అధికారులతో మంత్రి తుమ్మల ,ఎమ్మెల్యే జారే సమీక్ష
- ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం
- నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా ముందుకు వెళ్ళండి
- ప్రజలకు ఎటువంటి సమస్య ఉన్న ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావాలి.



**కరపత్రం ప్రతినిధి అశ్వారావుపేట, జూలై (03) :**
అశ్వారావుపేట నియోజవర్గం అందం గా ఉండాలని,సమస్యలు ఉంటే ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్ళాలని రాష్ట్ర వ్యవసాయ,సహకార,మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు.గురువారం గండుగులపల్లి లోని తన స్వగృహంలో అధికారులు, ఎమ్మెల్యే జారే ఆదినారాయణ తో కలిసి సమీక్ష నిర్వహించారు. సమీక్ష లో రోడ్లు, సెంట్రల్ లైటింగ్, చెరువులు,ఆంధ్రప్రదేశ్ సరిహద్దుగా ఉన్న అశ్వారావుపేట ను తెలంగాణ గుమ్మంగా తీర్చి దిద్దాలని తుమ్మల కోరారు.

**నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలో నడిపించాలి**

రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎమ్మెల్యే జారే ఆదినారాయణ గురువారం ఉదయం నియోజకవర్గంలోని అధికారులతో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నివాసంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశానికి అన్ని శాఖల అధికారులు పాల్గొనగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఎమ్మెల్యే జారే ఆదినారాయణ వారి నుంచి వివరాలు సేకరించారు. నియోజకవర్గంలోని ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూడాలని అధికారులు ఆదేశించారు, నియోజకవర్గంలో ఏ చిన్న సమస్య వచ్చినా అధికారుల దృష్టికి వచ్చిన వెంటనే ఆ సమస్యను ఎమ్మెల్యేకు తెలియజేయాలని అన్నారు. ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమనిఅన్ని శాఖల అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. నియోజకవర్గ అభివృద్ధి తమ లక్ష్యమని, నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని అందుకు తగిన ప్రణాళికలు రూపొందించాలని ఆదేశించారు. గిరిజన ప్రాంతాల్లో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులు మంత్రి తుమ్మల ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని అన్ని శాఖల అధికారులు అశ్వారావుపేట,దమ్మపేట తహసీల్దార్లు,విద్యుత్, ఇరిగేషన్,ఆర్ అండ్ బి,అటవీ, పంచాయతీ రాజ్,పోలీస్ శాఖ శాఖ అధికారులు పాల్గొన్నారు. ఆయిల్ ఫెడ్ రాష్ట్ర అధ్యక్షులు ఆలపాటి ప్రసాద్, కాంగ్రెస్ నాయకులు కొయ్యల అచ్యుత రావు,కాసాని నాగ ప్రసాద్,కె వి సత్యనారాయణ, మన్యం అప్పారావు,ఎర్ర వసంతరావు,మాజీ జడ్పీటీసీ పైడి వెంకటేశ్వర రావు ఉన్నారు.

# వర్షాకాలంలో విద్యుత్ వినియోగంలో రైతులు జాగ్రత్తగా ఉండాలి.

- సూర్యాపేట జిల్లా ఎస్ పి కె.నరసింహ



**కరపత్రం ప్రతినిధి సూర్యాపేట జిల్లా జూలై03..**
రైతులు విద్యుత్ ప్రమాదాల నుండి జాగ్రత్తగా ఉండాలని జిల్లా ఎస్పీ నరసింహ ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. వర్షాకాలం సమయంలో కరెంట్ స్థంబాలు,ట్రాన్స్ఫార్మర్స్ వద్ద వాతావరణం,పరిసరాలు పదునుగా ఉండి రైతులు ప్రమాదాలబారిన పడి మృత్యువాత పడ్డ సంఘటనలు ఉన్నాయి కావున రైతులు కరెంట్ తీగలు, స్తంభాలతో అప్రమత్తంగా ఉండాలి అని కోరారు. వ్యవసాయ సంబంధ విద్యుత్ తీగలు తెగడం లాంటి ఏవైనా సమస్యలు వస్తె రైతులు సొంతగా చేసుకోవద్దు సంభందిత అధికారులను ఆశ్రయించాలి లేదా టోల్ ఫ్రీ నెంబర్ 1912 కు ఫోన్ చేసి ఎలక్ట్రిసిటీ ఉద్యోగుల సేవలు ఉపయోగించుకోవాలి. అత్యవసర సమయంలో పోలీసు సేవలకు డయల్ 100 కు ఫోన్ చేయవచ్చని ఎస్పీ తెలిపారు.

# జూలై 3న సేయింట్ థామస్ హతసాక్షి డే

- నేడు భారతీయ క్రైస్తవ దినోత్సవం
- బిషప్ దుర్గం ప్రభాకర్ తెలంగాణ రాష్ట్ర క్రైస్తవ నాయకులు

**కరపత్రం ప్రతినిధి సూర్యాపేట జిల్లా జూలై 03**
సూర్యాపేట పట్టణ కేంద్రం స్థానిక 5వ వార్డు నందు తెలంగాణ రాష్ట్ర క్రైస్తవ నాయకులు,బేతెస్థ మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు బిషప్ దుర్గం ప్రభాకర్ తన నివాసంలో ఘనంగా జూలై 3న సేయింట్ థామస్ హతసాక్షి దినోత్సవం సందర్భంగా దేశ ప్రజలకు భారతీయ క్రైస్తవ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ క్రీ. శ. యేసు క్రీస్తు శిష్యులు అయినా 12 మంది లో ఒకరైన అపో. సేయింట్ థామస్ యేసు క్రీస్తూ డొక్కలో మరియు తన చేతి గాయములలో వ్రేలు పెట్టి చూసి నమ్మిన వాడు, క్రీ.శ 52లో భారత దేశంలోని కేరళ రాష్టంలోకి సువార్త నిమిత్తం వచ్చి అక్కడ నుండి తమిళనాడు కు సువార్త ను ప్రకటించి అనేకులను క్రీస్తూ లోని నడిపించారు, పరంగిమలై భారతదేశంలోని తమిళనాడులోని చెన్నైలోని ఒక చిన్న కొండ, గిండికి సమీపంలో మరియు చెన్నై అంతర్జాతీయ విమానాశ్రయానికి చాలా సమీపంలో ఉందని



భారతదేశంలోని పురాతన సిరియన్ క్రిస్టియన్ కమ్యూనిటీ వారి చర్చి యొక్క మూలాన్ని సెయింట్ థామస్ ది అపోస్టల్ గా గుర్తించారని సేయింట్ థామస్ 20 సంవత్సరాలు సువార్త ను ప్రకటించి క్రీ.శ 72లో మైలాపూర్ లో హతసాక్షిగా హత్యకు గురయ్యారని ఆయన మరణించిన దినం ప్రతి యేటా జూలై 3న పండుగగా జరపుకుంటరని అన్నారు. భారత దేశానికి సువార్త ఇంగ్లిష్ వారి ద్వారా రాలేదని, ఇశ్రాయెల్ నుండి వచ్చిందని గుర్తు చేస్తూ అది మాత్రమే కాకా వస్కోడీ గామా అమెరికా నుండి సముద్ర మార్గాన్ని మన దేశానికి కనిపెట్టకముందే భారతదేశం లో క్రైస్తవులు వున్నారని,ఇంకా బైబిల్ లోని పాత నిబంధనలోని పరో కాలం నానీ సమాజ మందిరం చిన గోగు కేరళ లోని కొచ్చి లో ఉందని అన్నారు.

# ఏడవ షరగత్ పీర్ల ఊరేగింపులో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తన్నీరు మల్లికార్జున్





**కరపత్రం ప్రతినిధి సూర్యాపేట జిల్లా జూలై03**
హుజూర్ నగర్ పట్టణంలో పీర్ల పండుగ ఏడో షరగత్ సందర్భంగా ముజావర్ షేక్ సైదా ఆధ్వర్యంలో పీర్ల ఊరేగింపు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు తన్నీరు మల్లికార్జున్ మరియు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొని పీర్ల పూజలు చేయగా ముజావర్లు షేక్ సైదా మోయిన్ నాగుల్ మీరా లు వారికి పీర్లు పట్టించి దువా చేశారు ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు మల్లికార్జున్ మాట్లాడుతూ అనాదికాలంగా హిందూ ముస్లిం ఐక్యతగా జరుపుకునే పీర్ల పండుగను పట్టణంలో ప్రతి సంవత్సరం ఇంత ఘనంగా నిర్వహిస్తున్నటువంటి ముజావార్ లని అభినందిస్తూ ఆరో తారీకు జరగబోయే మొహరం పండుగలో ప్రజలందరూ పాల్గొనాలని పాడిపంటలు మంచిగా పండాలని ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవించాలన్నారు కార్యక్రమంలో పట్టణ వైస్ ప్రెసిడెంట్ కోలపూడి యోహాన్. పట్టణ కార్యదర్శి ఎడవెల్లి వీరబాబు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వెల్దండ వీరారెడ్డి. సోషల్ మీడియా అనీఫ్. యువ నాయకులు చలిగంటి గణేష్ తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ పథకాల పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే జారే

- ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు , కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు అందజేత .
- 92 మంది లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ
- అశ్వారావుపేట ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో పథకాల పండగ





**కరపత్రం ప్రతినిధి అశ్వారావుపేట, జూలై (03) :**
అశ్వారావుపేట ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శాసనసభ్యులు జారె ఆదినారాయణ ప్రభుత్వ పథకాల పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఆయన చేతుల మీదుగా ఇందిరమ్మ ఇండ్ల పట్టాలు, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు, ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ చేశారు. ఆడబిడ్డలకు మేనమామగా వ్యవహరిస్తూ, మొత్తం 47 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాలకు చెందిన పేద కుటుంబాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు. సొంత ఇంటి కలను నెరవేర్చేందుకు ఇందిరమ్మ ఇండ్ల పథకం వేలాది కుటుంబాల ఆశలు నెరవేర్చుతుందన్నారు. అలాగే, సామాన్యుడి వివాహ ఆర్థిక భారం తగ్గించేందుకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు కుటుంబానికి పెద్ద దిక్కుగా మారాయని ఆయన అన్నారు. అశ్వారావుపేట మండలంలోని 30 గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు గురువారం ఈ చెక్కులు పంపిణీ చేశారు. అశ్వారావుపేట మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్‌లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సంక్షేమ పథకాల్లో భాగంగా కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకం కింద మొత్తం 92 చెక్కులను (రూ. 92,10,672 విలువైనవి) ఎమ్మెల్యే జారె పంపిణీ చేశారు. ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న బాధితులకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా 14 మంది లబ్ధిదారులకు 4,78,500 రూపాయలు తక్షణ సహాయం అందించడం జరుగుతోందని వివరించారు. ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాల మేలు అందేలా తన నియోజకవర్గంలో చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు.

# ధ్యాన బంధువులకు, ఆత్మ బంధువులకు, మాస్టర్ లందరికీ ధ్యానాభివందనాలు



**కరపత్రం ప్రతినిధి నిజామాబాద్,జులై (3)**
పి ఎస్ ఎస్ ఎం నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు అడ్వకేట్ సాయి కృష్ణారెడ్డి ప్రత్యేక చొరవతో ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ప్రొద్దుటూరు వినయ్ కుమార్ రెడ్డి తో మరియు సిద్దులగుట్ట ఆలయ కమిటీ సభ్యులతో చర్చించి.సుప్రసిద్ధ దేవస్థానం సిద్దులగుట్ట ఆర్మూర్ వద్ద నిర్మించిన శ్రీ నవనాథ సిద్దేశ్వర పిరమిడ్ ధ్యాన మహా శక్తి క్షేత్రం వద్ద ధ్యాన బంధువుల సౌకర్యార్థం ఈరోజు నీటి సౌకర్యాన్ని కల్పించి సిద్దులగుట్ట ఆలయ కమిటీ సభ్యులు జిమ్మి రవి,బట్టు శంకర్ తో కలిసి పిరమిడ్ మాస్టర్ల సమక్షంలో స్విచ్ ఆన్ చేసి, కొబ్బరికాయలు కొట్టి నీటి సౌకర్యాన్ని పిరమిడ్ వద్దకు అందించడం జరిగింది. అతి త్వరలోనే ధ్యాన బంధువుల సౌకర్యార్థం వంటశాల, డైనింగ్ హాల్, కిచెన్ నిర్మించడం జరుగుతుందని. మూత్రశాలలను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పి ఏస్ ఏస్ ఎం నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు అడ్వకేట్ సాయి కృష్ణారెడ్డి, ప్రచార కార్యదర్శి ఒడ్డెన్న యాదవ్, పిరమిడ్ మాస్టర్లు అంకాపూర్ ప్రశాంత్ రెడ్డి, ఆర్మూర్ కృష్ణ మదనపల్లి గ్రామ ధ్యాన బంధువులు తదితరులు పాల్గొన్నారు.

# హుజూర్ నగర్ పట్టణ అభివృద్ధి లక్ష్యంగా వందరోజుల ప్రణాళిక

**కరపత్రం ప్రతినిధి సూర్యాపేట జిల్లా జూలై03**
సుస్థిర పట్టణాభివృద్ధి సాధనే లక్ష్యంగా అన్ని మునిసిపాలిటీల్లో వంద రోజుల ప్రణాళిక అమలు చేయాలని రాష్ట్ర పురపాలక శాఖ నిర్ణయం మేరకు 'ఒక చర్య- ఒక మార్పు' అనే నినాదంతో 'ప్రజలే ముందు' అన్న విధానంలో భాగంగా పట్టణాల అభివృద్ధికి బాటలు వేయనున్న ఈ ప్రణాళికను ఈ నెల రెండో తేదీ నుంచి సెప్టెంబరు పదో తేదీ వరకూ అమలులో భాగంగా బుధవారం హుజూర్ నగర్ మున్సిపాలిటీలో 25వ వార్డులో సానిటరీ ఇన్స్పెక్టర్ మెరిగ అశోక్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కోతి సంపత్ రెడ్డి, 25వ వార్డ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సులువ చంద్రశేఖర్ లు ప్రారంభించారురాష్ట్రంలోని అన్ని మునిసిపాలిటీల్లో అవగాహనా ర్యాలీలు నిర్వహించుచున్న క్రమంలో ఈరోజు హుజూర్నగర్ పట్టణంలో సీతారాం నగర్ 25వ వార్డులో ఎటువంటి విపత్తునైనా ఎదుర్కొనే సామర్థ్యం గల పట్టణాలను రూపొందించడమే ఈ ప్రణాళిక లక్ష్యమని హుజూర్నగర్ మున్సిపాలిటీ శానిటరీ ఇన్స్పెక్టర్ మెరిగ



అశోక్ తెలియజేశారు. ఈ ప్రణాళిక అమలులో భాగంగా మునిసిపల్ రికార్డుల్లో ఉన్న తాగునీటి కనెక్షన్లతోపాటు కొత్త కనెక్షన్లను ఆన్‌లైన్‌లో నమోదు చేస్తామని ,ఇంటి పన్ను తక్కువ మదింపు చేసిన ఆస్తులను, అసలు పన్ను వేయని ఆస్తులను భువన్ సర్వే ద్వారా గుర్తించి వాటిపై సరైన ఆస్తి పన్ను వసూలు చేస్తామని, ప్రజల్లో తడి చెత్త పొడి చెత్త గురించి అవగాహన కార్యక్రమం ప్రదర్శన ద్వారా వార్డ్ ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కోత సంపత్ రెడ్డి, 25 వార్డు కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ సులువ చంద్రశేఖర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా తీసుకొని రాష్ట్ర మున్సిపాలిటీల అభివృద్ధి లక్ష్యంగా ప్రణాళికలు సిద్ధం చేసి వాటిని ఆచరణలో పెట్టడం అభినందించదగ్గ విషయమని, నీటి వరదల మరియు పౌరసరఫరాల మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి గారి సహాయ సహకారాలతో అభివృద్ధి దిశగా అడుగులు వేస్తామని అని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డ్ ఇంచార్జ్ బండ్ల అన్నపూర్ణ, ఆర్పీలు తెల్లబోయిన హేమలత, పాలపాటి శారద, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ యూత్ కార్యదర్శి పిల్లి శివశంకర్,నాయకులు పెందుర్తి సతీష్, బుడిగ సత్యనారాయణ, బుడగ మహేష్, వార్డు ప్రజలు సులువ నాగలక్ష్మి,ములకలపల్లి సీతాలు, బుడిగ ఈశ్వరి, ములకలపల్లి మౌనిక, ములకలపల్లి లక్ష్మి, బుడగ భారతమ్మ, వెన్నబోయిన పుష్పవతి మరియు మెప్పా, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..